

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆ మహనీయుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు.




ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శనివారం 1-11-2025 పేజీలు : 12




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మహమ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం..

## కొత్తపల్లి వద్ద
# ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు మృతి, పలువురు తీవ్రంగా గాయాలు

-పెళ్లి సంతోషం క్షణాల్లో విషాదంగా మారింది

విజన్ ఆంధ్ర అక్టోబర్ 31 భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లి వేడుకల ఆనందంలో బయలుదేరిన కుటుంబం క్షణాల్లోనే దుఃఖంలో మునిగిపోయింది. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.... మహబూబాబాద్కు మహబూబాబాద్ కురవి మండలం సుధన్‌పల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మి తో ఈ నెల 29న సిద్దిపేట జిల్లా పాలమాకుల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన భాస్కర్‌తో వివాహం జరిగింది. గురువారం “మారు పెళ్లి” కార్యక్రమం కోసం బంధువులు కలిసి బొలెరో వాహనంలో వెంకటాపురం వెళ్లి, కార్యక్రమం ముగించుకొని తిరుగు ప్రయాణంలో సుధన్‌పల్లికి బయలుదేరారు. మార్గ మధ్యంలో కొత్తపల్లి గ్రామ శివారులో వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపిన సమయంలో ఎల్కతుర్తి వైపు అతివేగంగా వస్తున్న బోర్వెల్ డీసీఎం బొలెరోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెడ్డబోయిన సప్న, శ్రీనాథ్, కళమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన







వారిని 108 వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మరో వ్యక్తి శ్రీరామ్ రాజు గార్డెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై రెడ్డబోయిన శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముల్కనూర్ ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బోర్వెల్ వాహనం నడిపిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఎంజీఎం ఆసుపత్రిలో క్షతగాత్రు లను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల వద్ద విచారించారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే



కాణిపాకం, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## జమ్ములమ్మ పరశురామ స్వామి దేవస్థానం
# ఉండి లెక్కింపు

9 పేజీలో...

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు

10 పేజీలో...

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

రక్తదానంచేసినమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయఇన్చార్జి దయాకర్ రెడ్డి

ఎస్ఐని సన్మానించిన సిపి సునీల్ దత్

నేలకొండపల్లిలో విజయవంతమైన రక్తదానశిబిరం



రక్తదానం చేసిన 1254 మంది దాతలు

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

రక్తదానశిబిరాన్ని ప్రారంభించిన ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

12 పేజీలో...

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్29(విజన్ ఆంధ్ర) తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్కూల్ ను సందర్శించి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల



2 పేజీలో...

కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



వాజేడు,అక్టోబర్31(విజన్ ఆంధ్ర): వాజేడు మండలం,పేరూరు పంచాయతీకి చెందిన బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కోరం పగిడయ్య,ఆత్మకూరి ప్రవీణ్, ఆత్మకూరి రాఘవ రాజు,గొబ్బూరి రఘుపతి,కుర్సం రాంబాబు, తునూరి జయరాజు లకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటూ,వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు,దాట్ల సీతారామరాజు,వత్సవాయి జగన్నాథరాజు,కాజావలి, కాకర్లపూడి కళ్యాణ్,రమేష్, కృష్ణమూర్తి,కృష్ణ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయండి



యాదమరి, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ మరియు పంచాయితీ, మండల కమిటీలు కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం సమన్యాయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ మరియు జెడ్పీ వైస్ చైర్మన్ , యాదమరి మండల అధ్యక్షులు బి.ధనంజయరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

మెనూ ప్రకారం మాంసాహారం, అరటి పండ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు.భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు.విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థులు బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను ఆదిరోహించవచ్చని కలెక్టర్ విద్యార్థినిలకు సూచించారు. రెగ్యులర్ పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. అలాగే ఫేస్ రికగ్నేషన్ ఆఫ్ (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ ను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విశాలపట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి తొమ్మిదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయోసైన్స్ తో పాటు వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ లపై ప్రశ్నలు అడిగారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడవచ్చని అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ డి ఈ ఓ బిక్షపతి కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

**సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు,క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.**



వేములవాడ రూరల్, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 2k రన్ నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్ధార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం,రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాజశేఖర్, సతీష్, రమేష్,ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ జరిగింది. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో శ్రీ రామలింగేశ్వర స్వామి పురాతన ఆలయ నిర్మాణం కోసం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నారబోయిన శ్రీనివాస్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగింది. వేదపండితులు రామనందస్వామి, ఆచార్యులు, (పాండురం గురుస్వామి)చే శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు రాపోల మధు సూదన్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొని ముగ్గుపోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భూమి పూజ సందర్భంగా హెూమం, నిత్యపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో నారబోయిన శ్రీనివాస్, రాపోలు మధుసూదన్ రెడ్డి, చోక్కం రాములు, మహేశ్వరం లక్ష్మణ చారి, కుసుమ రమేష్, సానాది రాజు, పండుగ శ్రీనివాసు, రాపోలు శివ చరణ్ రెడ్డి, చల్లా సంపత్ రెడ్డి, రొయ్యల కనుకయ్య, మారపాక ప్రభాకర్, రాజు, తాటికొండ రమేష్, కోరుకొ ప్పుల మధు, ఎడమ గట్టయ్య, ఎడమ అశోక్, ఎడమ నాగరాజు, మేకల రాజయ్య,



చుక్కారెడ్డి, నారాబోయిన వెంక టయ్య, యాదగిరి, కుమార్, మాడూరి వెంకటయ్య, అక్కెనపల్లి రామ్ నరసయ్య, ఈగ గట్టుమల్లు, మల్లే ష్, రాగుల రాజేశ్వర్, రాజేష్, బలిజ హరీష్, దుంప మహేందర్, నాగరాజు, శివాలయం పూజారి ప్రతాపగిరి రవి, అర్చకులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి

**డిఆర్వో విశ్వేశ్వర నాయుడు**

**ఘనంగా "ఏక్తా దివస్" సర్ధార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి వేడుకలు**

కడప,అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): భిన్నత్వంలో ఏకత్వం, సమైక్యత, సౌభ్రాతృత్వాలకు ప్రతీకగా వెలుగొందుతున్న. మన భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిస్తూ అదే "ఏక్తా దివస్'' ముఖ్య ఉద్దేశ్యమని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు.సర్ధార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో రాష్ట్రీయ "ఏక్తా దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలెక్టరేట్ అధికారులతో కలిసి సర్ధార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ భారతదేశపు "ఉక్కు మనిషి"గా ప్రపంచ దేశాలకు స్ఫూర్తిని ఇచ్చిన సర్ధార్ వల్లభ్ భాయి పటేల్హెూజయంతి రోజును భారత ప్రభుత్వం "ఏక్తా దివస్"గా పరిగణించి ఆయనను స్మరించుకోవడం అభినంద నీయం అన్నారు. 1875,హెూఅక్టోబరు 31నహెూగుజరాత్లోని నాడియార్లో జవేరిభాయ్, లాడ్ భాయి దంపతులకు జన్మించిన సర్ధార్. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో నంహెూకావడానికి గట్టి కృషిచేశారన్నారు. ఇంగ్లాండులోహెూబారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడైన సర్ధార్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీహెూనేతృత్వంలో కొనసాగిన స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నారన్నారు.బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం సర్ధార్ అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారన్నారు. 1931లో జరిగినహెూభారత జాతీయ కాంగ్రెస్హెూమహాసభకు అధ్యక్షత వహించడంతో పాటు..హెూభారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించారని, అందులో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్గా కూడా వ్యవహరించారన్నారు. స్వాతంత్ర్యానంతరంహెూజవహార్ లాల్ నెహ్రూహెూనేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హెూంశాఖ మంత్రి గానూ,హెూఉప ప్రధానమంత్రిహెూగానూబాధ్యతలను నిర్వహించారని ఆయన సేవలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తినిచ్చాయన్నారు. భారత ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేలా గుజరాత్లోని నర్మదా నదీ తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో 2018 అక్టోబరు 31న ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఆయన విగ్రహాన్ని భారత ప్రభుత్వం ఆవిష్కరించిందన్నారు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఎకత్వ చిహ్నము) అని నామకరణం చేశారన్నారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అన్నారు.కార్యక్రమంలో ముందుగా."దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, అంతేగాక ఈ సందేశాన్ని తోటివా రందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషిచేస్తానని" సభకు హాజరైన వారందరి చేత డిఆర్ఓ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి స్టెప్ సీఈవో విజయ్ కుమార్ మెప్మా పిడి కిరణ్ కుమార్, కలెక్టరేట్ లోని సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎస్ .ముదగల్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బోథ్ మార్కెట్లో వ్యర్థాలు తొలగింపు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ వ్యవసాయ మార్కెట్లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగనదని ఆలోచనతో, మార్కెట్ పరిసరాలను శుభ్రపరచడం జరిగిందని, మార్కెట్లో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, యువ నాయకులు అలపాటి అచ్యుతానంద రెడ్డి పాల్గొన్నారు

## నిజాం మెడలు వంచి.. రజాకార్ల రాక్షస పాలన నుండి తెలంగాణ కు విముక్తి కల్పించిన ధీరోదాత్తుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

### జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31,( విజన్ ఆంధ్ర) అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ పాల్గొని... సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి, సమాచార ప్రసార శాఖ మంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహానుభావుడు.దేశ ఐక్యతే అసలైన స్వాతంత్ర్యమని నమ్మిన గొప్ప దేశ భక్తుడు.. తన సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ఐక్యంగా నిలిపిన దీరశాలి, ఉక్కుమనిషి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు అదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషి

**– చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించిన పోలీసు సిబ్బంది.**

**-దేశ ఐక్యతను, భద్రతను కాపాడుతానని సిబ్బందిచే ప్రతిజ్ఞ.**

**-జాతీయ ఐక్యత దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) నిర్వహణ**

**- అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా కార్యాలయ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బంది సమక్షంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు తో సత్కరించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరితో సర్దార్ చేసిన సేవలను గూర్చి కొనియాడారు. జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహిస్తూ సిబ్బంది అందరిచే దేశ ఐక్యమత్యం సమగ్రత భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితం అవుతానని అంతేకాక ఈ సందేశాన్ని తోటి వారందరితో విస్తరింప చేయడానికి గట్టిగా కృషి చేస్తానని సత్యం ప్రతిజ్ఞ చేస్తున్నాను సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క దర్శనీయత చర్యల వల్ల లభ్యమైన నా దేశ ఏకీకరణ స్ఫూర్తితో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను నా దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటునందిస్తానని సత్య నిష్టతో తీర్మానం చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి సిబ్బంది అందరికీ తెలియజేస్తూ ఆయన స్వతంత్ర భారత తొలి హెూం శాఖ మంత్రిగా సేవలందించారని అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న 565 సంస్థానాలను విలీనం చేయడంలో కీలకపాత్రను పోషించడం జరిగిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ స్టేట్ విలీనంలో ముఖ్యపాత్రను పోషించడం జరిగిందని తెలిపారు. అతివాదులలో ఒకరైన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర సమరయోధులలో ముఖ్యమైన వారిని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహల్లాద, సూపరిండెంట్లు సంజీవ్, సిసి కొండరాజు, రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

### - పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్రా)బీ భారతదేశ ఉక్కుమనిషి, దేశ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికుడు, సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు.

సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ “అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ పోషించిన పాత్ర చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోతుంది అని తెలిపారు. విద్యార్థులు ఆయన దేశభక్తి, నిబద్ధతను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి” అని అన్నారు. ఈ ర్యాలీలో విద్యార్థులు సర్దార్ పటేల్ చిత్రపటాన్ని పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ తిరిగారు . ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ రమేష్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**-కాంగ్రెస్ జిల్లా నాయకులు ముద్దసాని రాంచంద్రారెడ్డి.మామిడి సత్తిరెడ్డి**

**- గ్రామంలో అలుగు పోస్తున్న చెరువు**



యాదాద్రి అక్టోబర్ 31 వలిగొండ (విజన్ ఆంధ్ర) రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో చెరువు నిండి అలుగు పోస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు గ్రామ రైతులతో కలిసి వారు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ బునాదిగాని కాలువ ద్వారా మండలంలోని చెరువులు నిండుకుంటూ మా గ్రామ చెరువు నిండిన సందర్భంగా సీఎంకు. ఎమ్మెల్యేకు.రైతులు హర్షం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల కళలను సాకారం చేయడానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని బునాది గాని కాల్వ ద్వారా సాగునీటిని విడుదల చేసి చెరువులు నింపడం జరుగుతుందని తెలిపారు రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడంతోపాటు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించిందని అన్నారు రైతుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ముద్దసాని జయసింహారెడ్డి అంజిరెడ్డి మొగిలి పాక పాపయ్య జడిగే వెంకన్న సిద్దయ్య చారి మొగిలిపాక నరసింహ జడిగే నరసింహ ముత్యాలు చంద్రకళ సంజీవరెడ్డి చంద్రయ్య నరసింహ గ్రామ సిపిఎం పార్టీ కార్యదర్శి మొగిలిపాక నరసింహ యూత్ నాయకులు రాంబాబు పరుశరాములు బజరంగ యూత్ సభ్యులు మధు సాయి రైతులు నరసింహ రంగారెడ్డి వెంకన్న స్వామి శేఖర్ దశరథ సుదర్శన్ రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులుగా పదవీవిరమణ చేసిన సుస్వాగతం - రాష్ట్ర అధ్యక్షులు



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) నవంబర్ 01:- తెలంగాణ రాష్ట్రంలో వ్యాయమ విద్య శిక్షణ చేసి నిరుద్యోగులు గానే అక్టోబర్ 31 న పదవీ విరమణ అయ్యారని తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య మైత్రి సదస్సు రాష్ట్ర అధ్యక్షులు వి. సత్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక తెలంగాణ వస్తే నీళ్లు, నీదులు ఉద్యోగాల వస్తగాయని ఆశతో వ్యాయామ నిరుద్యోగులు నిమ్రత, నిజాయితీతో,మూడు నెలల పాటు రోడ్ల మీద కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ ఆడి పోరా టాలు చేశారని, తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వాలు పాఠ శాలల్లో వ్యాయమ ఉపాధ్యాయు లని నియమించ లేని కారణంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్ని పోస్టులకు వయస్సు మీరి పోయి అక్టోబర్ 31 న ఏజ్ బారైనా వ్యాయమ ఉపాధ్యాయ ఉద్యోగాల్లో చేరకుండానే 20,167 మంది నిరుద్యోగులుగా రిటైర్డ్ అయ్యారని సత్యగౌడ్ ఆవేదన వ్యక్తం చేసారు.రిటైర్డ్ అయినా వ్యాయమ నిరుద్యోగులు మీ శేష భావిజీవితం ఎలాంటి చీకు చింత లేకుండా,మీ భార్య పిల్లలతో మీ ఇంట్లోనే " కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ ఆడుతు " పాడుతూ రోజు మూడు పూటల ప్రభుత్వ "సబ్సిడీ బియ్యం " తిని, అనారోగ్యానికి గురైతే ఏ ఆసుపత్రిలో నైనా"ఆరోగ్య శ్రీ" పథకం తో లబ్ధి పొందుతూ మీ కుటుంబంతో ఆయు: రారోగ్య , ఐశ్వర్యాలతో విజయ వంతంగా గడవాలని వి. సత్యగౌడ్ కోరారు.ఇది ఇల ఉండగా ఈ రోజు వరకు రేషన్ కార్డు రాని వారు రెవిన్యూ వారికి నయానో బయనో ఇచ్చుకొని రేషన్ కార్డు పొందాలని ఈ సందర్భంగా సత్యగౌడ్ సూసించారుఇది ఇలా ఉండగ తెలంగాణలో వ్యాయమ డిప్లొమా శిక్షణ పొందిన వారు 67,974, వ్యాయమ డిగ్రీ చేసిన వారు 34,542,ఉండగా వ్యాయామ విద్యలో పి. జి చేసిన వారు 26,489 మంది శిక్షణ పొందిన వారు ఉన్నారని సత్యగౌడ్ తెలియజేసారు.

**ఇలా చేస్తే ప్రభుత్వానికి మంచిపేరు**

తెలంగాణ లో అన్ని జూనియర్ కళాశాలల్లో, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ ప్రతిపదికన ఫిజికల్ డైరెక్టర్లు %ద% ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించి నెలకు రూ. 25,000/- నుండి 45,000/- %ద% 10,000 నుండి 20,000/- వరకు వేతనం ఇచ్చేటట్లు చూడాలని,ఇల వ్యాయమ ఉపాధ్యాయులుగా నియేమిస్తే ప్రభుత్వా నికి మంచి పేరు వస్తుందని సత్యగౌడ్ ఈ సందర్భంగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం



నేరేడుచర్ల అక్టోబర్ 31విజన్ ఆంధ్ర : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో ఘనంగా ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవ నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... ఏఐటియూసి 1920 వ సంవత్సరంలో ఏర్పడి పోరాటాలు ఉద్యమాల చరిత్రతో 106వ అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కార్మిక వర్గానికి ఆయన విప్లవ శుభాకాంక్షలు తెలియజేశారు... బ్రిటిష్ కాలం మొదలుకొని నేటి వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 44 కార్మిక చట్టాలు సాధించుకుంటే వాటిని నాలుగు కోడ్ లుగా విభజించిన కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని తక్షణమే పాత పద్ధతిలో 44 కార్మిక చట్టాలను తిరిగి అమలు చేయాలని, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను తక్షణమే పర్మినెంట్ చేసి అందరికీ కనీస వేతనం కింద నేలకు 26 వేల రూపాయల జీతాన్ని చెల్లించాలని, స్కీం వర్కర్లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విధానాలను విడనాడాలని లేకపోతే కార్మిక వర్గం ఐక్యమై ప్రభుత్వాల విధానాలపై ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు ముత్యాల భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను లారీ అసోసియేషన్ అధ్యక్షుడు అకేష్ ప్రధాన కార్యదర్శి ఎస్కె రఫీ ఉపాధ్యక్షుడు బి కనకయ్య సహాయ కార్యదర్శి శంకర్ కోశాధికారి భూదేశ్వరరావు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకటే మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎం వెంకన్న షేక్ జానీ షేక్ నాగుల్ రోషన్ అల్తాఫ్ పాల్గొన్నారు

జూబ్లీహిల్స్‌లో గడ్డం వివేక్‌తో కలిసి కూన శ్రీశైలం గౌడ్

# ఇంటింటి ప్రచారం



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్‌పేట్ డివిజన్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరఫున ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పలు కాలనీల్లో ప్రజలను కలుసుకుని పార్టీ అభ్యర్థి తరఫున ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,“ జూబ్లీహిల్స్ అభివృద్ధికి కేవలం కాంగ్రెస్ పార్టీనే హామీ ఇవ్వగలదు అని తెలిపారు. ప్రజల విశ్వాసానికి అర్హుడైన కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించి పార్టీని బలోపేతం చేయాలి,” అని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూన శ్రీశైలం గౌడ్ అభిమానులు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిమ్మిరాల గ్రామపంచాయతీకి 50 ఎల్ఈడి లైట్లు బహుకరణ

కోదాడ, అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని చిమ్మిరియాల గ్రామపంచాయతీ పరిధిలో రావూరి రంగయ్య వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రావూరి రంగయ్య, భార్య రావూరి లక్ష్మీ. కుమారులు రావూరి రాజేంద్ర 50 ఎల్ ఈ డి లైట్లును గ్రామపంచాయతీకి బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావూరి రంగయ్య జ్ఞాపకార్థం చిమిరాల గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త గురువయ్య, అప్పారావు వీర ప్రసాద్ రావూరి బాబు, గ్రామ కార్యదర్శి వీరబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

### 44 కార్మిక చట్టాల పునరుద్ధరణే నిజమైన సంస్కరణ

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్.డీ. యూసఫ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): దేశ వ్యాప్తంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.డీ. యూసుఫ్ పతాకవిష్కరణ చేసి, ఊరేగింపులో పాల్గొని ఉత్సాహపూర్వక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ ు“1920లో ఏఐటీయూసీ ఆవిర్భావం తర్వాతే భారతదేశంలో కార్మిక చట్టాలు అమలులోకి వచ్చాయి అని చెప్పారు. ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే 1921లో ఫ్యాక్టరీస్ యాక్ట్ సవరణలు, 1923లో కార్మిక నష్టపరిహార చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ యాక్ట్, 1936లో వేతన చెల్లింపు చట్టం, 1946లో ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ చట్టం, 1947లో పారిశ్రామిక వివాదాల చట్టం వంటి అనేక చట్టాలు సాధించగలిగాం,” అని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల రక్షణ కోసం ఉన్న 44 చట్టాలను రద్దు చేసి, వ్యాపార వర్గాలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లను తెచ్చింది




అన్నారు. ఇవి అమలైతే యూనియన్లకు గుర్తింపు ఉండదు, పర్మినెంట్ ఉద్యోగాలు ఉండవు, 12 గంటల పనిని బలవంతంగా చేయిస్తారు అని తెలిపారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక నిబంధనలను ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తోంది,” అని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు యూసుఫ్ డిమాండ్ చేస్తూ ు“ఈ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, పాత 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి అన్నారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి, అందరినీ పర్మినెంట్ చేయాలి అని చెప్పారు. కనీస వేతనాలు 18 సంవత్సరాలుగా పెంచలేదు ు వెంటనే పెంచాలి అని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలు, ఆటో డ్రైవర్లు, హాకార్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి. ఎల్.ఐ.సి సొమ్మును కార్పొరేట్ లకు బదలాయించడం మానుకోవాలి,” అన్నారు. జిల్లా అధ్యక్షులు కె. స్వామి, ఉపాధ్యక్షులు ఇ. ఉమామహేష్, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు వి. హరినాధరావు తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ురాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతనాలపై జి.ఓ.లు విడుదల చేయాలి అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి అని తెలిపారు. ఈఎస్ఐ, పీఎఫ్ చట్టాలను కఠినంగా అమలు చేయాలి అని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కేసులు, కార్డు పంపిణీ జాప్యం తొలగించి, వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి అని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల పాత పెన్షన్ విధానం మళ్లీ అమలు చేయాలి,” అని డిమాండ్ చేశారు. వేడుకల సందర్భంగా జీడిమెట్ల ఈఎస్ఐ ఆసుపత్రి, ఉషోదయ టవర్స్ ఎదురుగా హమాలీ అడ్డా, జీడిమెట్ల ఏఐటీయూసీ కార్యాలయం, ఆర్‌టీసీ డిపో, గుట్టయార్డ్, ఐడీపీఎల్ ఆటో అడ్డా, జగత్‌గిరిగుట్ట, రంగారెడ్డి నగర్, గాంధీనగర్, శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాల్లో పతాకవిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎమ్. నర్సింహా రెడ్డి, సుంకి రెడ్డి, సీ. నర్సింలు, కె. మహేష్, బి. నాగయ్య, బి. కనకయ్య, సామ్యూయెల్, టీ. కమల తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



అలంపూర్ అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం రోజు ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఏఎస్ సంపత్ కుమార్ ఆదేశానుసారంగ మండల పార్టీ అధ్యక్షులు జయన్న అధ్యక్షతనతో ఐజ పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పార్టీ కార్యాలయంలో నాయకులందరూ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప , మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు వైస్ చైర్మన్ మచ్చర్ల కుమార్ లతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకల నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి, సీనియర్ నాయకులు భూమి పురం నరసింహారెడ్డి, ఉప్పల తిప్పన్న , గాల్ రెడ్డి, తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాజు నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు, దేవేంద్ర, రవీందర్, పాండురంగ, మహేష్ ,కృష్ణారెడ్డి ,ఈరన్న, ముక్కెరన్న, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు,తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని భూమికను ప్రతిభా పురస్కారాన్ని అందించిన జిల్లా ఎస్పీ



గద్వాల అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21ను పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టుకు చెందిన విద్యార్థిని, ఎం. భూమిక 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం జరిగింది. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం రోజు జరిగిన ముగింపు కార్యక్రమంలో గౌరవ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థిని భూమికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నల్లా రెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళలలు

ఇందిరాగాంధీ వర్ధంతి 41 సందర్భంగా కొండపాక మండలములోని కొండపాక గ్రామ పంచాయతీ పరిధిలో కొండపాక గ్రామశాఖ అధ్యక్షులు బుద్ధి రమేష్ గారి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళలలు అర్పించిన కొండపాక మండలము కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు మాజీ %ఎజూజూ% అనసూయ కనకరములు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్శరాములు,



సీనియర్ నాయకులు పంభాల సురేందర్, ఉప్ప సర్పంచ్ కొమురయ్య, సిద్ధులు, ఏర్పుల కనకరాములు వెంకటేష్, వార్డ్ మెంబర్ నర్సింలు, గణేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# సమాచార శాఖలో వివిధ సేవల్లో పని చేసిన కలవాల శ్రీనివాసరావు రాజ్యలక్ష్మి, దంపతులకు ఘన సన్మానం

### సమాచార శాఖలో శ్రీనివాస్ రావు చేసిన సేవలు అభినందనీయం

### టీజేయు, ఉమ్మడి,వరంగల్ జిల్లా ఇన్చార్జి బూస రమేష్ యాదవ్,

జనగామ అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా కేంద్రంలో సమాచార శాఖలో వివిధ హోదాలో పనిచేసిన కలవాలా శ్రీనివాస్ రావురాజ్యలక్ష్మి, పదవి విరమణ కార్యక్రమం కలెక్టర్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఇంచార్జ్ భూస రమేష్ యాదవ్, జనగామ జిల్లా అధ్యక్షుడు కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్,ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా టీజేయు, ఇన్చార్జి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కలవాల శ్రీనివాస్ రావు, గత మూడు సంవత్సరాలుగా జనగామ జిల్లా సమాచార అధికారిక వచ్చి అతి తక్కువ సమయంలో అందరికీ సుపరిచితుడు అయ్యాడు అని, ఆయన జర్నలిజంలో ఎప్పుడూ నిత్య విద్యార్థి అని ప్రతిదీ ఆచితూచి వార్తలు రాస్తాడు అని అందరికీ




కలుపుకోలుగా ఉంటూ జిల్లాలో మంచి సేవలు అందించాడని అతను ఎక్కడున్నా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతోటి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతోటి సంతోషంగా జీవించాలని ఆయన మనకు అందించిన సేవలు ఎంతో అభినందనీయం అన్నారు.

# సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ"

### జాతీయ ఏకత, యువ శక్తి ఐక్యతకు ప్రతీకగా

### పాల్గొన్న 500 మంది యువత

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని శుక్రవారం మేడ్చల్ జోన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. దేశ ఏకత, సామాజిక ఐక్యత, యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణను పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ ప్రతీకాత్మక పరుగును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద నర్సింగ్ కాలేజ్, సిఎంఆర్ కాలేజీలు, మల్లారెడ్డి కాలేజ్ మరియు మేడ్చల్ పరిధిలోని వివిధ యువసంఘాల నుండి సుమారు 500 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు."రన్ ఫర్ యూనిటీ" అయోధ్య ఎక్స్ రోడ్ వద్ద ప్రారంభమై, గౌడవెల్లి రామ్‌రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ముగిసింది. అనంతరం ఫిట్‌నెస్,



క్రమశిక్షణ, ఐక్యత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి ఐపీఎస్, అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్, ఏసీపీ మేడ్చల్ శంకర్‌రెడ్డి, ఏసీపీ పేట్ బషీరాబాద్ బాలగంగిరెడ్డి, అలాగే జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పాల్గొని యువతను ప్రోత్సహించారు.

# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**- పోషణ మాసం వేడుకలు.**

**సర్దార్ పటేల్ ఆలోచనలు అందరికీ ఆదర్శం కావాలి**

**౹- జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) జాతీయ ఐక్యత దినోత్సవం, పోషణ మాసం వేడుకలు శుక్రవారం ఆదిలాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి జిల్లా పరిషత్ హాల్ వరకు నిర్వహించిన ఐక్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ రాజార్షి షా ప్రారంభించారు.

విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు "దేశం ఒకటే %-% మనసులు కలవాలి", "పటేల్ మన ప్రేరణ" వంటి నినాదాలతో ఉత్సాహంగా నడిచారు. అనంతరం జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆకట్టుకున్నాయి.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ఏకీకరణలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన దూరదృష్టి, ధైర్యం మనందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, ఆలోచనలు ప్రతి భారతీయుడు అనుసరించాలని కోరారు. పటేల్ మార్గంలో నడిస్తేనే ఐక్యమైన భారత్ మరింత బలపడుతుందని తెలిపారు.

పోషణ మాసం ప్రాధాన్యంపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి పోషకాహారం ఎంతో అవసరం. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. స్థానికంగా లభించే పప్పులు, ఆకుకూరలు, పండ్లతో వంటకాలు తయారు



చేసి తీసుకుంటే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యవంతమవుతుందని, అందుకే అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ పోషణ మాసం, ఎక్తా దివాస్, దశముక్త భారత్ అంశాలపై అధికారులు, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. పోషణ మాసం పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశేష సేవలందించిన అంగన్‌వాడీ సిబ్బందిని ప్రశంసాపత్రాలతో సత్కరించారు.

అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించిన కలెక్టర్, స్థానిక ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. "స్వస్థ భారత్ %-% పోషిత భారత్" అనే నినాదంతో రూపొందించిన ఫ్లెక్సీపై సంతకం చేసి కార్యక్రమానికి శుభారంభం చేశారు. సెల్ఫీ పాయింట్ వద్ద అధికారులతో కలిసి కలెక్టర్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సోమ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి మిల్కా, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.



## బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సేవలు మరువలేనివి – బోథ్, పట్టణ ఆటో యూనియన్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) : బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సేవలు వెలకట్టలేనివి అని శుక్రవారం బోథ్ మండల ఆటో యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ అధ్యక్షులు షేక్ అలీ ఉపాధ్యక్షులు దాసరి పురుషోత్తం సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వెంకటేశ్వర మందిర్ నుండి చించోలి గ్రామం వరకు రోడ్డుకు ఇరు వైపులా పెరిగిన పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలను ఉమేష్ సమకూర్చిన జెసిబి సౌజన్యంతో కన్జర్వేషన్ సొసైటీ ముందుండి తొలగింపజేయడం చాలా మంచి విషయమని తెలిపారు. ముఖ్యంగా దట్టంగా పెరిగిన పొదలను తొలగించడం ద్వారా కొంతవరకు ప్రమాదాలను నివారించినట్లు అయిందని వారి పేర్కొన్నారు. మునుముందుగా భవిష్యత్తులో ఇటువంటి సమాజ హితమైన కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇంతియాజ్, కోశాధికారి నౌషద్, షాగీర్ అహమద్, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలకపల్లిలో కుండపోత వర్షాలు ప్రజలను పట్టించుకోని అధికారులు

తెలకపల్లి, అక్టోబర్ 29(విజన్ ఆంధ్ర) మండలం లో రెండు రోజులుగా భారీ వర్షాల కారణంగా జన జీవనం అతలా కుతలంగా మారింది మండలంలోని లక్నారం గ్రామంలో వర్షపు నీరు బైని బాలయ్య ఇంట్లోకి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండలేని పరిస్థితి ఏర్పడింది అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడంలేదని హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు సాల్వా చారి ఆందోళన వ్యక్తం చేశారు గ్రామాలలో పలుచోట్ల వరద నీరు ఇళ్లల్లోకి చేరి అవస్థలకు గురవుతున్న ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు కనీస వసతి లేక సతమతమవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులను ఆదుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వేగవంతంగా కాంగ్రెస్ వ్యూహాత్మక చర్చలు

**ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



కుతుబుల్లాపూర్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు వ్యూహాలను బలపరచడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు , ముఖ్య నాయకులు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వనాథన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పాల్గొని పార్టీ బలాన్ని పెంపొందించే మార్గాలను చర్చించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కూడా పాల్గొని నాయకులకు మార్గదర్శక సూచనలు చేశారు. నియోజకవర్గ అభ్యర్థి విజయం కోసం ప్రతి డివిజన్ స్థాయిలో సమన్వయ చర్యలు చేపట్టాలని, ప్రజల మధ్య పార్టీ కార్యకర్తలు చురుకుగా మమేకం కావాలని సూచించారు. షేక్‌పేట్ డివిజన్ ఇంచార్జ్‌లు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫహీం, మెట్టు సాయికుమార్, నీలం మధు, పూజల హరికృష్ణ తదితరులు పాల్గొని అభ్యర్థి విజయాన్ని సాధించేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందించారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో జరిపిన ఈ సమావేశం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపాటుకు దారితీసేలా కీలకంగా నిలవనుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## లిఫ్ట్ ప్రమాదం.. ఏడుగురు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు!

**నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఘటన**

**- అనుమతులు లేని భవనం పై వివాదం**

**లిఫ్ట్ కూలిపోవడంతో ఏడుగురు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు**

**గాయపడిన వారిని పీపుల్స్ హాస్పిటల్‌లో చికిత్సకు తరలింపు**

**భవనానికి సరైన అనుమతులు లేవని ఆరోపణలు**

**ఎంఈఓ రామకృష్ణ పరామర్శ - కఠిన చర్యల హామీ**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ ప్రాంతంలో గౌతమ్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఉదయం ఘోర లిఫ్ట్ ప్రమాదం చోటుచేసుకుంది. స్కూల్ భవనంలో లిఫ్ట్ అకస్మాత్తుగా కూలిపోవడంతో ఏడుగురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని తక్షణమే స్థానికుల సహాయంతో ప్రగతినగర్‌లోని పీపుల్స్ హాస్పిటల్కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, భవనంలో లిఫ్ట్ సదుపాయం తగిన భద్రతా ప్రమాణాలు పాటించకుండానే ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే, ఆ భవనానికి సరైన మున్సిపల్ అనుమతులు కూడా లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికులు స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపించారు. ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఎంఈఓ రామకృష్ణ హాస్పిటల్‌లో గాయపడిన ఉపాధ్యాయులను పరామర్శించారు. బాధితులకు ఉత్తమ వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. స్థానిక విద్యా విభాగం, మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. ప్రజల భద్రతను పట్టించుకోకుండా అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన పాలకమండలి బాధ్యతలు స్వీకరణ

హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : ప్రెస్ క్లబ్ ఫ్యామిలీ క్లబ్‌గా మార్చి తీరుతాం కొత్త కార్యవర్గం హామీ.

హైదరాబాద్, అక్టోబర్, 31:హైదరాబాద్ ప్రెస్ క్లబ్ 2025- 2027 నూతన కార్యవర్గం నిరాడంబరంగా బాధ్యతలు చేపట్టింది.

గత ఆదివారం జరిగిన ఎన్నికలలో ఫ్రెండ్స్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. శుక్రవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఆవరణలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల,ఉపాధ్యక్షులుగా అరుణ అత్తలూరి, ఏ .రాజేష్, జాయింట్ సెక్రటరీలుగా చిలుకూరి హరి ప్రసాద్, బాబురావు. వి, ట్రెజరర్ గా రమేష్ వైట్ల బాధ్యతలు చేపట్టారు.

ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్ .ఉమాదేవి, మర్యాద రమాదేవి, రాజేశ్వరి కళ్యాణం ,శంకర్ శిగ, కస్తూరి శ్రీనివాస్, నాగరాజు వనం, శ్రీనివాస రెడ్డి, రచన ముడింబి , అశోక్ దయ్యాల, సత్యనారాయణ అలియాస్ సత్తిబాబు, అమిత్ భట్టు బాధ్యతలు స్వీకరించారు. ఏపీప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ సమక్షంలో పాత పాలకమండలి మినిట్స్ బుక్ ను నూతన కార్యవర్గానికి అందజేసింది. ఈఎన్నికల రిటర్నింగ్ అధికారి




శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కొండ శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులకు ఎన్నికైనసర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్టాత్మక క్లబ్ గా పేరున్న హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ను మరింత అభివృద్ధి చేయడంతో పాటు క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం పని చేయాలని నూతన పాలకమండలికి సీనియర్ పాత్రికేయులు సూచించారు. తమపై ఎంతో విశ్వాసంతో ఓటు వేసి గెలిపించిన సభ్యుల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పనిచేస్తామని నూతన పాలకమండలి ప్రకటించింది. ఎన్నికల వరకే వేరువేరు ప్యానల్స్ అని ఎన్నికలు ఎన్నికలు ముగిశాక పోటీ చేసిన వారందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని నూతన పాలకమండలి తెలిపింది.

ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్. వేణుగోపాల్ నాయుడు ఆర్ రవికాంత్ రెడ్డిలు తమ బాధ్యతలను కొత్త కమిటీకి అప్పగించారు. ఆరు దశాబ్దాల చరిత్ర గల ప్రెస్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మార్చడంతో పాటు సభ్యులకు ఇచ్చిన హామీలన్నింటిని నిలుపుకుంటామని నూతన పాలకమండలి ఈ సందర్భంగా హామీ ఇచ్చింది. నవంబర్ లో ఫ్యామిలీ గెట్ టు గెదర్ నిర్వహించడంతోపాటు వివిధ నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పాలకమండలి ఈ సందర్భంగా వెల్లడించింది.

ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ , రాష్ట్ర బీసీ బిసి కమిషన్ సభ్యులు సురేందర్, జనం సాక్షి అధినేత రెహమాన్, సీనియర్ పాత్రికేయులు, సీ.జీ.కే మూర్తి సహా పలువురు సీనియర్ జర్నలిస్టులు బి.కిరణ్, హాష్మీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు...

# వైపర్ కళాశాలలో ఇండక్షన్ డే మరియు గ్రాడ్యుయేషన్ డే



విజన్ ఆంధ్ర నర్సాపూర్ టౌన్ న్యూస్ : నేడు నర్సాపూర్ పట్టణంలోని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కళాశాలలో నిర్వహించినటువంటి ఇండక్షన్ డే మరియు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కే విష్ణు రాజు ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ విష్ణు రాజు మాట్లాడుతూ ఫార్మసీ రంగం పట్ల ఫార్మసీస్టులకు ఉన్నటువంటి ప్రాధాన్యతను గురించి వారికి ఉన్నటువంటి అవకాశాలను గురించి ఎన్నో విషయాలను కొత్తగా కళాశాలలో చేరుతున్నటువంటి విద్యార్థులకు చెప్పడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. రమేష్ గారు మాట్లాడుతూ వైపర్ కళాశాలకు సంబంధించి మరియు కళాశాలకు ఉన్నటువంటి అధునాతన సదుపాయాల గురించి ఈ కళాశాలలో చదువుకుంటే కలిగేటటువంటి ఎన్నో రకమైనటువంటి లాభాల గురించి విద్యార్థులకే కాకుండా వారి తల్లిదండ్రులకు కూడా అర్థమయ్యేటటువంటి విధంగా ఎన్నో వివరాలను తెలియజేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది . అదేవిధంగా ఫార్మసీ విద్యను పురస్కరించుకొని బయటికి వెళ్తున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ సమాజంలోకి ఫార్మసిస్టులుగా బయటకు వెళ్తున్నటువంటి విద్యార్థులకు ఎన్నో అమూల్యమైనటువంటి విషయాలను తెలియజేయడం జరిగింది ఫార్మసీ కున్నటువంటి ప్రాముఖ్యతను వాళ్ళ ఉద్యోగాల్లో వాళ్ళు నిర్వహించాల్సిన బాధ్యతను తెలియజేస్తూ వారి యొక్క ప్రసంగం కొనసాగింది మరి ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రమేష్ మరియు ఆర్ ఎన్ డి దిన్ డాక్టర్ వివిఎస్ రాజేంద్రప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులను పూర్తి చేస్తా.... నార్ని శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 31: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో యాభై లక్షల రూపాయల అంచనాతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం మరియు కాలనీ వాసులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్ నో 12 లో సీసీ రోడ్ నిర్మాణ పనులను దగ్గరుండి పరిశీలించడం జరిగిందని, ప్రజలు కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,హా అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్, దేవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యలపై ఉద్యమించాలి



## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి
## సీపీఐ(ఎం) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ) : స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారానికి ప్రభుత్వం ఒత్తిడి తీసుకువొచ్చే విదంగా ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ లోని జయశంకర్ హాల్లో సీపీఐ(ఎం) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్పుల నర్సింహా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి పోరు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందో, స్థానిక ఎమ్మెల్యేలను నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. రంగారెడ్డి జిల్లాలో ప్రధానంగా భూసమస్యలు ఉన్నాయని ఆ భూ సమస్యలు పరిష్కారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ధరణి పేరుతో నాటి ప్రభుత్వం దగా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పేరుతో ఆర్వోర్ చట్టం తీసుకు వచ్చిందన్నారు. కనీసం భూ భారతితోనైనా రైతుల భూ సమస్యలు తీరుతాయని ఆశించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ధరణికి, భూ భారతి పెద్దగా తేడా ఏమీ లేదన్నారు. పేర్లు మార్పు తప్ప రైతులకు పెద్ద ప్రయోజనం లేదన్నారు. రెవెన్యూ సదస్సుల పేరుతో అధికారులు, ప్రభుత్వం కాలయాపన చేసింది తప్ప రైతుల సమస్యలు పరిష్కారించ లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందుకూరి జగన్, రాంచందర్, డి.జగదీశ్, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానేతలకు నివాళులు అర్పించిన



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 31: కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీ లో ఉదయము స్వాతంత్ర సమర యోధులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి మరియు భారత తొలి మహిళా ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిల్ల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి %ు% అద్యక్షులు భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం కాలని వాసులు వెంకటేశ్వర్లు, చెన్న కేశవలు, బాబు, మూర్తి ,నాగేశ్వర్ రావు, వెంకటేష్, పట్టాభి రెడ్డి మధు,ఉమా మహేశ్వర్ రావు, లక్ష మన, శివ రాజ్ యాదవ్ లు పాల్గొన్నారు వారు దేశానికి చేసిన పనులు సేవలు వక్తలు పేర్కొన్నారు. మనం కూడా దేశానికి వీలైనంత వరకు సేవ చేయాలని కోరుతూ మనవి చేశారు.

# పాత్రికేయులపై దాడులు చేస్తే ఖబర్దార్
## - ప్రజా సంఘాలు

అనంతపురం అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): ప్రజలను ఇబ్బందులకు గురిచేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వివరాలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో పాత్రికేయుల కృషి ఎనలేనిదని అటువంటి విలేకరులపై భౌతిక దాడులు చేస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు మధు ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొందరి ప్రజా ప్రతినిధుల అండతో చెలరేగిపోయిన అక్రమార్కులు సహజ వనరులను యదేచ్ఛగా నేలమట్టం చేయడమే కాకుండా పట్టపగలే భూమిని సైతం పెద్దపెద్ద గుంతలుగా తవ్వి ఆ మట్టిని సైతం అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న వారిని అడ్డుకోవడంలో అధికారులు విఫలమైన తరుణంలో అక్రమాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చిన విలేకరులపై దాడులు చేయడం సిగ్గుచేటని అలాంటి వారిపై ప్రత్యేక చట్టం ద్వారా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న బుక్కరాయసముద్రం మండలంలో కొందరు వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విలేకరుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆ కుటుంబాలను దుర్భాషలాడుతూ భౌతిక దాడులకు తెగబడ్డారని మహిళలను సైతం బూతులతో రెచ్చిపోయి భయభ్రాంతులకు గురి చేశారంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఉందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో పాత్రికేయులకే రక్షణ లేదంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. తక్షణమే సంబంధిత ప్రజాప్రతినిధులు బాధ్యత వహించి పాత్రికేయుల ఇంటి పై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకొని బాధిత విలేకరులకు తక్షణమే బే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఉద్యమం ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.


# రైతుల పంట పొలాలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం

## పశుసంవర్ధక శాఖ రంగారెడ్డి జిల్లా జేడీ మధుసూధన్

## బండలేమూర్ గ్రామాన్ని సందర్శించిన పశుసంవర్ధక శాఖ జేడీ



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ): రైతుల పంట పొలాలను నష్టం చేస్తున్న పశువులను తరలించడానికి తగు చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ జేడి మధుసూదన్ తెలిపారు. మంచాల మండలం బండలేమురు గ్రామంలో రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్న అడవి పశువులను తరలించి రైతుల పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పశుసంవర్ధక రంగారెడ్డి జిల్లా జెడి మధుసూదన్ శుక్రవారం బండాలేమూర్ వచ్చి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, పల్లె వీరయ్య రైతులు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సుమారుగా 100 పశువులు విచ్చల విడిగా తిరుగుతూ రైతులు వేసిన పంటలను మేసి నాశనం చేస్తున్నాయని అన్నారు. దీంతో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వెయ్యి ఎకరాల్లో పంటలు వేయకుండా పడవుగా వుంచడం జరిగిందని చెప్పారు. ఉన్న ఒక్కటి రెండు ఎకరాల్లో పంటలు వేసుకోకపోవడంతో బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పంటలు వేయకపోవడంతో రైతు బరోసా పథకం సహాయం అందడం లేదని అన్నారు. కొద్దిపాటి రైతులు వేసిన పంటలను కాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలకాయల కాయడానికి నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. 10 సంవత్సరాలుగా పంటలు పశువులు మెసిపోతున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఇక్కడి పశువులను తరలించాలని తరలించి తమ పంట పొలాలను కాపాడాలని కోరారు. పశువులను వారం రోజుల్లో తరలించకపోతే రైతులమంతా కలిసి వాటిని తరలించడానికి పూనుకుంటామని, అందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని చెప్పి కోరారు. అనంతరం జెడి మధుసూదన్ మాట్లాడుతూ... రైతుల ఆవేదన పరిస్థితులు అన్నిటిని రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ కు రిపోర్టు అందజేసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల పశుసంవర్ధక డాక్టర్ వనజ, రైతులు మాజీ వార్డు సభ్యులు సుదర్శన్ గడ్డం అంజయ్య, నాతి చంద్రయ్య, జోగు సాయిలు, జక్కలి శంకరయ్య, బినమోని రాములు, జపాల శంకర్, జాపల శ్రీను, పార్వతి శ్రీశైలం, జరూపుల కిషన్, సఖ్య, జోగు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం

## : బీజేపీ కూకట్ పల్లి ఇంచార్జి కాంతారావు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 31: దివంగత నేత , స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మాజీ హెూంశాఖ మంత్రి, ఉపప్రధానిగా సేవలందించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి ఇన్చార్జి మాధవరం కాంతారావు తెలిపారు. పటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కాంతారావు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మయ్య. వంశి రెడ్డి , సుధా రవి , వినోద్ గౌడ్ , తోట రమేష్ , చారి , వెంకటరమణ యాదవ్, ప్రేమ్ , రేపల్లె రాజు, శిరీష , బాల నగర్ రమేష్ ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

## నిర్వహించిన గంభీరావుపేట పోలీస్



గంభీరావుపేట అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా గంభీరావుపేట మండలకేంద్రంలోని తెలంగాణ స్థూపం నుండి కేజీ టు పీజీ విద్యాలయం వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 2k రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ, వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏ ఎస్ ఐ దేవేందర్ రెడ్డి, తోపాటు పోలీసు సిబ్బంది గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి మృతి బాధాకరం



**-కార్యకర్త మృతుని కుటుంబానికి 5000 రూ ఆర్థిక సహాయం.**

**- బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్.**

అనంతగిరి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): బిజెపి పార్టీ కార్యకర్త మృతి బాధాకరమని శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి అకాల మరణంపై పార్టీ నాయకులు కుటుంబానికి పరామర్శించి ఈ సందర్భంగా కార్యకర్త మృతుడు రామస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ ఆదేశానుసారం మృతుని కుటుంబానికి ఆర్థికంగా 5000, రూపాయలను అంజి యాదవ్ సోదరుడు బిజెపి పార్టీ నాయకులు వెంకటేష్ బాబు చేతుల మీదగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మృతుడు రామస్వామి కుటుంబానికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ తరపున రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కట్టుకోజు నాగేంద్ర చారి, నాయకులు సుంకర లింగారెడ్డి, పోతునూరు లింగయ్య, కంటూ వీరబాబు, బిజీగా రాంబాబు, సూదుల కరుణాకర్, కొరివి వీరబాబు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసులుగా ఎదగండి

**ఐక్యమత్యానికి మించిన ఆయుధం మరొకటి లేదు**

**సమైక్యతే భారతదేశ భవితకు మార్గం**

**మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి**

**పట్నంలో ఘనంగా ఏక్తా దివస్ వేడుకలు**

**ఆకట్టుకున్న పలు కళాశాలల విద్యార్థుల ప్రదర్శన**




ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసులుగా ఎదగాలని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి పిలుపునిచ్చారు. ఐకమత్యానికి మించిన ఆయుధం మరొకటి లేదని ఆమె విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సమైక్యతే దేశ భవితకు మార్గం అన్నారు. శుక్రవారం దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నంలో రన్ ఫర్ యూనిటీ ఏక్తా దివస్ వేడుకలను ఏసీపీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు విద్యార్థులతో కలిసి యూనిటీ ఫర్ రన్ లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డీసీపీ సునీతా రెడ్డి మాట్లాడారు... సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఐకమత్యమే మహాబలం అన్నారు. దేశాన్ని ఐకమత్యంగా ముందుకు నడిపించడానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. దేశ సమగ్రత, ఐకమత్యం, భద్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ఎంతో కృషి చేశారని వివరించారు. సర్దార్ వల్లభాయ్ స్ఫూర్తితో విద్యార్థులు ముందు సాగాలని పిలుపునిచ్చారు. శత్రువును ఓడించాలంటే ఐకమత్యానికి మించిన ఆయుధం మరొకటి లేదని ఆమె చెప్పారు. జీవితంలో నిలదొక్కుకోవాలంటే యువత ఐకమత్యాన్ని ఆయుధంగా చేసుకొని ముందుకు సాగాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో విద్యార్థులు వివిధ రంగాలలో రాణించాలని సూచించారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థులకు, తదితరులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజు, సీఐలు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, నందీశ్వర్ రెడ్డి, మధు, రవికుమార్, వేణుగోపాల్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పలు కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని భూమికను ప్రతిభా పురస్కారాన్ని అందించిన జిల్లా ఎస్పీ

గద్వాల అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21ను పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టుకు చెందిన విద్యార్థిని, ఎం. భూమిక 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం జరిగింది. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం రోజు జరిగిన ముగింపు కార్యక్రమంలో గౌరవ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థిని భూమికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లా రెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## గజ్వేల్ పట్టణంలో రన్ ఫర్ యూనిటీ



గజ్వేల్, 31 అక్టోబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదిన సందర్భంగా రన్ ఫర్ యూనిటీ 2కే రన్ లో భాగంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళీ, ఇన్స్పెక్టర్ సైద, ప్రజ్ఞాపూర్ ఏఈ విద్యుత్ శాఖ సత్యం, పోలీసు సిబ్బంది గజ్వేల్ పట్టణానికి చెందిన రన్నర్స్, వాకర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఆరోగ్యమే మహాభాగ్యం, ప్రతిరోజు రన్నింగ్, వాకింగ్, యోగా, సైక్లింగ్, స్విమ్మింగ్, ఏదో ఒకటి చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, ఆరోగ్యంగా ఉంటే మనిషి ఏదైనా సాధించవచ్చని, మరియు మనం తీసుకునే ఆహారంలో కూడా సమతుల్యత ఉండాలని, అప్పుడే ఆరోగ్యం బాగుంటుందరు.

## గ్రామ పటేల్ ఇంటి అవర్ణలోనే సర్దార్ వల్లభాయ్ జయంతి వేడుకలు

గాదిగూడ, అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను శుక్రవారం గాదిగూడ మండల కేంద్రంలోని టిడబ్ల్యూ పీఎస్ ధర్మగూడ పాఠశాల విద్యార్థులు గ్రామ పెటేల్ ఇంటి అవర్ణలోనే ఘనంగా నిర్వహించారు. ఈ జయంతిలో గ్రామ పటేల్ నాగోరావ్ పాల్గొని ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశానికి చేసిన అసాధారణ సేవలను గుర్తు చేశారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకొని నడవాలని బడి పిల్లలను కోరారు.మా పిల్లల కోసం మెరుగైన విద్యను అందించడానికి మంచి ఉపాధ్యాయుడుని నియమించారు. మాకు చాలా సంతోషంగా ఉంది కానీ పిల్లలకు మంచి విద్య భోదించేందుకు భవనం లేక మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఉన్నత అధికారులు ధర్మగూడ పాఠశాల భవన సమస్య పై స్పందించి మారుమూల ప్రాంతమైన ఆదివాసీ పిల్లలకు మంచి విద్య అందించేదుకు



కొత్త భవనం నిర్మించేదుకు కృషి చేయాలని గ్రామ పటేల్ కోరారు.మారుస్కోలా మారు, మెస్రం శ్యాంరావ్, కోరేంగా సీతారాం,సిడాం ప్రకాష్,మెస్రం అంబురావ్,సిడాం లాల్ శావ్, సోయం నాగోరావ్,సిఆర్టీ ఉపాధ్యాయులు తొడసం గోవింద్ రావ్ పిల్లలు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## - ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం, 31 అక్టోబర్ 2025 (విజన్ ఆంధ్ర) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం జూబ్లీహిల్స్ రహమత్ నగర్, అంజయ్య కాలనీలో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సిసిఐ పత్తి కొనుగోలు కమిటీ సభ్యుడు చిట్కుల శివారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఏ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు, ఉచిత కరెంటు, సన్న బియ్యం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ప్రజలు ఉన్నారని, నవీన్ యాదవ్ ప్రజల మనిషిని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకుడు



నవీన్ యాదవ్ కు అఖండ మెజారిటీతో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్, దప్పు గణేష్, స్థానిక నాయకులు, శివకుమార్, జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ పరశురామ స్వామి దేవస్థానం ఉండి లెక్కింపు

గద్వాల అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల గద్వాల్ టౌన్ జమ్మిచేడు గ్రామంలో జమ్ములమ్మ పరశురామ స్వామి దేవస్థానంలో శనివారం రోజున దేవాదాయ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్ చైర్మన్ ఎం.సి.వెంకట్రాములు ధర్మకర్తల మండలి సభ్యులు యూనియన్ బ్యాంకు మేనేజర్ సిబ్బంది గ్రామపెద్దలు గ్రామస్తులు భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమం యందు 3 నెలలకు గాను మొత్తం హుండీ ఆదాయం రూ 9,78,159 / అక్షరాల తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఒక్క వంద యాభై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చినదని ఇట్టి హుండీ లెక్కింపు యందు వెండి బంగారం ఏమియు రాలేదని తెలియజేసిన కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్

# భాగ్యనగరంలో నవంబర్ 1 న లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ

ఉప్పల్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1 న ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ అన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 18 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయిపై



దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 18 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని, కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని, ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఇన్చార్జ్ కేశపాక రామ్ చందర్ మాదిగ, ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు ఏర్పుల నర్సింగరావు మాదిగ, పొన్నాల మహేందర్ మాదిగ, ఏళ్ల సంతోష్ మాదిగ ,కొరపాక యోగేష్ మాదిగ, కుమార్ మాదిగ, చింత మధు మాదిగ,సుమన్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీలో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు డీలక్స్ బస్సు



### టీజీఎస్ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీ లో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు డీలక్స్ బస్సు

మహబూబాబాద్, విజన్ ఆంధ్ర ఆర్ సి : మహబూబాబాద్ డిపో నుండి తేదీ 16/11/2025 రోజున టీజీఎస్ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీలో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు కు 40 సీట్ల డీలక్స్ బస్సు 16/11/2025.రాత్రి 11 గంటలకు వెళ్ళుటకు సిద్ధంగా ఉంటుంది ఈ బస్సు 16/11/2025 రోజున పంచారామాలకు (అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట)చేరుకుని 18/11/25 రోజున తిరిగి మహబూబాబాద్ చేరుకుంటుంది. అందుకుగాను. ఒక్కొక్కరికి పెద్దలకు:1700/.పిల్లలకు 900/ రూపాయలు చార్జీల నిమిత్తముఅవుతుందని.బుకింగ్ కొరకు. ఎమ్మార.రెడ్డి 7396210102 ఎండి.నబి 9948214022 బుకింగ్ ఇంచార్జ్ అను నెంబర్కు ఫోన్ పే మరియు డైరెక్ట్ గా కూడా కలిసి సీట్లు బుక్ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.లిఇట్టి టూరు ప్యాకేజీలలో భోజన, వసతులు మీరే భరించవలెను.ఇట్టి సదా అవకాశాన్ని మహబూబాబాద్ పరిసర ప్రజలు వినియోగించుకొని పంచారామాల పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని ఆర్టీసీ ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగ్యశ్రమం కావాలని డిపో మేనేజర్ ప్రకటన తెలపడం జరిగింది,

## చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు నాయకురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

రేగొండ అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నారాయణపూర్ గ్రామంలో బిజెపి నాయకులు గణపాక ప్రేమలత కిరణ్ దంపతుల కూతురు శ్రీవళి సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశ్వీర్వాదించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరైనారు .వారి వెంట జిల్లా ఉపాధ్యక్షురాలు కోడపాక స్వరూప బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఎల్లావుల రాజు, బిజెవైయం నాయకులు శివరాజు,,బూత్ అధ్యక్షులు కన్నేవేణ భాస్కర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు

**- ఎమ్మెల్యే డా మురళీ నాయక్...**

**-రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు**

**- ఎమ్మెల్యే డా మురళీ నాయక్...**

**-పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్**

(విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ నియోజకవర్గం నేడు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బెతోల్ గ్రామం నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ స్థానిక నాయకులు,వ్యవసాయ అధికారులు,రైతు సంఘ నాయకులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ... రైతులు పండించిన పత్తి పంటలను తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, ఎవరూ ప్రైవేట్ దళారుల వలలో పడకూడదని సూచించారు.



రైతుల సమస్యలను అర్థం చేసుకుని, సరైన మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అహర్నిశలు కృషి చేస్తున్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గాదిగూడ ఎస్సై ప్రణయ్ ఆధ్వర్యంలో 2కే రన్



గాదిగూడ, అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర ): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిట్ లో భాగంగా శుక్రవారం గాదిగూడ మండల పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ ను ఎస్సై ప్రణయ్ ప్రారంభించారు.విద్యార్థులు యువత స్థానికులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.ఈ రన్ ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు, స్ఫూర్తి ప్రజల్లో ప్రతిధ్వానించాలని పేర్కొన్నారు.అనంతరం 2%ఖ% రన్ లో పాల్గొన్న విద్యార్థి విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్,హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్, శృతి, తేజశ్రీ, నగేష్, పిడి గులాబ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

తెలకపల్లి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ మాట్లాడుతూ దేశం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని కొనియాడారు దేశంలోని అనేక సంస్థానాలను భారత్ లో కలిపిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎం సువర్ణ, ఉపాధ్యాయులు భాస్కర్, రామకృష్ణ, రేణుక, జీత, సబిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నాగ్పూర్‌లో నర్సింగ్ రావు పుస్తకానికి ఆదరణ

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) నవంబర్ 01:- సృష్టి కంటే చరిత్ర గొప్పదని పురాతన కట్టడాల ను రక్షించుకొనే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని నాగ్పూర్ కు చెందిన అశ్విని లింబన్న అన్నారు. నాగ్పూర్ లో అక్టోబర్ 27 నుండి 29 వరకు జరిగిన (25) శ్రీ ఆర్య , సోమ క్షత్రియ కుల దేవత నిమిషంభ దేవి రాజితోత్సవాల్లో భాగంగా గురువారం రోజు ముగింపు కార్యక్రమం లో నిజామాబాదు జిల్లా బాల్కొండ కు చెందిన బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు రచించిన “అల్లకొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయా లకు ప్రసిద్ధి పుస్తకావిష్కరణ చేస్తూ అశ్విని లింబన్న అన్నారు. “నేటి బాల్కొండ,పూర్వపు అల్లకొండ నాగ్పూర్ కు చెందిన నాగ్పూర్ లోని సదర్ కు చెందిన బి.లింబన్న 08-04-1959 లోనే బాల్కొండ లో ఉన్న శ్రీ నిమిషాంబ దేవి విగ్రహానికి వెండితో చేయించిన చంద్రహారం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉందని గుర్తు చేసారు. సృష్టిలో ఒక కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలుస్తాయని - అలాగే గొప్ప నాయకులు మరణిస్తే ఆకాశం లోని చుక్కలు రాలుతాయని “ అలాగే సృష్టి లో కవులు రచయితలు ఉన్నంత కాలం కళాకారులు రచించిన చరిత్రలే భావితరాలకు గుర్తుండి పోయే విధంగా నిలిచి పోతాయని అయన అన్నారు.1059 లో అల్లయ్య కొండయ్య మల్ల యోధుల ద్వారా నిర్మిత మైన అల్లకొండ సామ్రజ్యాన్ని కాకతీయ గణపతి దేవుల హయాంలో ఖిల్లా రూపంగా నిర్మిత మైందని దేశ స్వాతంత్ర్యానికి పూర్వము రాజుల పాలనలో ఖిల్లా,దుర్గాలు, కోటలు డంగు చున్నాముతో నిర్మిత మై నేడు శితిలా వస్తలో ఉన్నాయని,గుంటూరు జిల్లా జగ్గయ్యపేట కు చెందిన చెంద్రశేఖర్



అన్నారు.మరి కొన్ని సంవత్స రాల్లో ఆనవాళ్లు లేకుండా కూలి పోయి ప్రమాదం ఉందని అల్ల కొండ లోని పురాతన కట్టడాలను రక్షించుకొనే బాధ్యత అల్లకొండ లో జన్మించిన ప్రతి పౌరుడిపై ఉందని ఈ పురాతన కట్టాడాల బావి తరాలకు గుర్తుండి పోయే విదంగా కాపాడు కోవాలని, సామజిక ఉద్యమం చరిత్ర కారుల వల్లనే సాధ్యం అవు తుందని హైదరాబాద్ కు చెందిన యన్. వెంకటేశ్వర్ అన్నారు.నేను నా బాల్యంలో అల్ల కొండ ఖిల్లాను చూశానని మల్లి పుస్తక రూపంలో చూస్తున్నందుకు నాకు గర్వంగా ఉందని ఆ నాటి చరిత్రను కళ్ళకు ఆగుపించే విదంగా పుస్తక రూపంలో తీసుక వచ్చిన పుస్తక రచయిత బి.అర్.నర్సింగ్ రావు ని అభినందిస్తూ అల్లకొండ చరిత్రను చదివి ఇంకో పదిమందికి తెలిసేలా చేస్తానని నాగ్పూర్ సదర్ కు చెందిన శ్రీకాంత్ అన్నారు.పూర్వపు కట్టాడాలన్ని “ఏ మతస్థుల సొత్తు కాదు” ఖిల్లాలో అన్ని కట్టడాలు భావి తరాలకు గుర్తుండే విధంగా ఉండాలని సదస్సులో పాల్గొన్న హైదరాబాద్ కు చెందిన నాంపల్లి రవి వర్మ అభిప్రాయ పడ్డారు. 1780- 1836 కాలంలో మద్రాసు సుప్రీంకోర్టు ప్లీడరు ఏనుగుల వీరస్వామి కాశీయాత్ర లో భాగంగా భారత పర్యటన చేస్తూ బాల్కొండ లో 1830 లో జూన్ 26 నుండి 29 వరకు విడిది చేసినట్లు ఆయన వ్రాసుకున్న “కాశీయాత్ర అనుభ వాల్లో ఏనుగు ల వీరస్వామి వివ రించారాని గుర్తి చేసారు.అలాగే బాల్కొండ పురాతన ఖిల్లా భూములు అంతరించి పోవడానికి ప్రధాన కారణాలు నాలుగు అని 1).ప్రజలు చరిత్ర తెలుసుకోలేక పోవడం. 2).ప్రజల్లోఐక్యమత్యం లేక పోవడం. 3).పూర్వ సాంకృతి సా%శీ%ప్రదాయాలు వది లేయడం 4).రాష్ట్ర పర్యాటక శాఖ మరియు కేంద్ర ప్రభుత్వాలు పురాతన కట్టడాల పున : నిర్మాణాలు చేయక పోవడమేనని ఈ నాలుగు కారణాల వల్లనే పూర్వ కట్టడాలు శితిలావస్థలో ఉన్నాయని రవి వర్మ అన్నారు.ఈ సందర్భంగా పుస్తక రచయిత బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మాట్లాడుతు 1059 లో ఏర్పడ్డ పూర్వ ఖిల్లా ప్రకృతి సంపదని కొందరు లూటీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. బాల్కొండ ఖిల్లాను పర్యటక కేంద్రంగా గుర్తించి మరమ్మతులు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి భారతదేశ ప్రధానమంత్రి కి విజ్ఞప్తి చేసినట్టు నర్సింగ్ రావు వివరించారు.




## పెన్ పహాడ్ పోలీసు ఆధ్వర్యంలో
# 2కే రన్ విజయవంతం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్

పెన్ పహాడ్, అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర) : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని పెన్ పహాడ్ మండల కేంద్రంలో శుక్రవారం పెన్ పహాడ్ ఎస్సై కాస్తల గోపికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ విజయవంతమైంది . పెన్ పహాడ్ చౌరస్తా నుండి అనంతరం ఎక్స్ రోడ్ వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెన్ పహాడ్ తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ పాల్గొన్నారు. టూ కే రన్ లో మొదటగా వచ్చిన వారికి తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపిటిసి కొండేటి పవన్, చెన్నగాని రాంబాబు గౌడ్, పోలీస్ సిబ్బంది,యువకులు, విద్యార్థులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం...
### -ఉక్కుమనిషి,భారతరత్న,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి



నేరేడుచర్ల అక్టోబర్ 31విజన్ ఆంధ్ర : ఉక్కుమనిషి,భారతరత్న,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి మహోత్సవాన్ని పీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి పెంచికల్ దీన్నే కాంప్లెక్స్ హెచ్ఎం ఎల్ శ్రీనివాసరావు మేడారం హెచ్ఎం పి పరశురాములు మండల పరిధి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యపోరాట యోధుడిగా,స్వాతంత్ర్య అనంతరం భారత తొలి హోంశాఖ మాత్యులుగా భారత్ లో 562 సంస్థానాలను విలీనం చేయించి దేశ ఐక్యతకు కృషి సల్పిన మహనీయుడని కొనియాడారు కార్యక్రమంలో మండల పరిధి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## బైకును ఢీకొన్న కారు ఒకరు స్పాట్ డెత్



గద్వాల అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం ఉండవెల్లి శివారులో 44వ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఉండవెల్లి గ్రామానికి చెందిన రాజు చింటు 36 అనే వ్యక్తి కర్నూల్ పట్టణానికి వెళుతుండగా అతివేగంగా హైదరాబాద్ నుండి కర్నూల్ వైపు వస్తున్న స్కార్పియో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రాజును కర్నూలు తరలించగా మృతి చెందినట్లు 108 సిబ్బంది తెలిపారు. ఇతను సంతోష్ నగర్ లోని లాడ్జి నందు సూపర్వైజర్ గా పని చేస్తున్నట్లు సమాచారం.

# అవమానభారంతో వివాహిత మహిళ ఆత్మహత్య

### తుంగతుర్తి ఎస్సై వేధింపులకు తాళలేక విషాదం



తుంగతుర్తి అక్టోబర్ 31( విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో జరిగిన మృదువైన సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వెంపటి గ్రామానికి చెందిన సోమ నర్సమ్మ (50) అనే వివాహిత మహిళ తుంగతుర్తి ఎస్సై క్రాంతికుమార్ వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం.

కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ు సుమారు 15 రోజుల క్రితం నర్సమ్మ బావ మల్లయ్య ఇంటిలో బంగారం పోయిందని ఆరోపణల నేపథ్యంలో, మల్లయ్య ఫిర్యాదు ఆధారంగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దాంతో నర్సమ్మను పలుమార్లు విచారణకు పిలిపించి, గురువారం రాత్రి 8 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఆ సమయంలో ఎస్సై క్రాంతికుమార్, నర్సమ్మను తీవ్రంగా మందలించి, "నీవే దొంగతనం చేశావు, నీ ఫింగర్ ప్రింట్స్ ఉన్నాయి, ఒప్పుకో లేకపోతే జైలుకు పంపుతాం" అంటూ బెదిరింపులకు దిగినట్లు మృతురాలి కుమార్తెలు సరిత, అనిత, కుమారుడు మహేష్ తెలిపారు.

ఈ అవమానంతో మానసిక ఆవేదనకు గురైన నర్సమ్మ రాత్రికి రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనతో వెంపటి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఎస్సై క్రాంతికుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగ పదవీ విరమణ



కొమురవెల్లి, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర): శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో పనిచేయుచున్న సిరిగిరి శ్రీరాములు పర్యవేక్షకులు గా పనిచేసి పదవి విరమణ సందర్భంగా దేవాలయము వద్ద పదవి విరమణ కార్యక్రమము ఏర్పాటు చేశారు . శ్రీరాములు దేవాదాయ శాఖలో గత 35 సంవత్సరములుగా పనిచేస్తున్నారు . చాలా కాలము వేములవాడ దేవస్థానములో పనిచేసి కొమురవెల్లి దేవాలయమునకు బదిలీపై వచ్చి ఇక్కడ 14 నెలలు పనిచేస్తూ ఈరోజు పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమములో ఆలయ సహాయ కార్య నిర్వాహణ అధికారి శ్రీ బుద్ధి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పడిగన్న గారి ఆంజనేయులు అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులుగా వేములవాడ దేవాలయ ఉద్యోగం అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ మహాదేవుని శ్రీనివాస్, ధర్మకర్తలు మండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ ,కే జయప్రకాష్ రెడ్డి ,కే మోహన్ రెడ్డి మరియు ఆలయ అర్చకులు ,సిబ్బంది ,ఒగ్గు పూజల సంఘం అధ్యక్షులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆలయం ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శ్రీ రాములు 35 సంవత్సరములు గా అతను విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సక్రమముగా విధులు నిర్వర్తించారని ,ఇక్కడ పనిచేసిన కాలములో కూడా నిబద్ధతతో పనిచేశారని, పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదని ఇలాంటి మంచి వ్యక్తి పదవి విరమణ పొందడం ఉద్యోగులకు కొద్దిగా లోటు అని ,శ్రీరాములు శేష జీవితం శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో గడపాలని కోరారు.

# ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు

### - రావికంటి చంద్రశేఖర్



గజ్వేల్ నియోజకవర్గం, 31 అక్టోబర్ 2025 (విజన్ ఆంధ్ర) : ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండ గ్రామం పేరు కూటమి ప్రభుత్వం వాసవి పెనుగొండ గా నామకరణం చేసి జీవో విడుదల చేసిన సందర్భంగా ఏపీ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం సేవాదళ్ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా సేవాదళ్ అధ్యక్షులు రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పేరును పెనుగొండ గ్రామం ముందు చేర్చి వాసవి పెనుగొండ గా నామకరణం చేసిన ఏపీ కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## రాజన్న ఆలయ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నిజాయితీ
## మహిళకు హ్యాండ్ బ్యాగ్ అప్పగింత



వేములవాడ టౌన్ అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ కౌంటర్ కేంద్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి నిజాయితీ చాటుకున్నాడు. వివరాల్లోకెళితే కంది కట్కూర్ కు చెందిన భక్తురాలు రాజన్న ఆలయంలో శుక్రవారం దర్శనార్థం వచ్చింది. దర్శనం అనంతరం లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసిన అనంతరం హ్యాండ్ బ్యాగ్ అక్కడే మరిచిపోయింది. గమనించిన కాంట్రాక్టు ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి హ్యాండ్ బ్యాగ్ ను భక్తురాలికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. దీంతో హ్యాండ్ బ్యాగ్ అప్పగించిన ఉద్యోగికి భక్తురాలు ధన్యవాదాలు తెలిపింది.



## పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరా గాంధీ

### -కాంగ్రెస్ పార్టీ నేతల నివాళి

యాదాద్రి అక్టోబర్ 31 వలిగొండ (విజన్ ఆంధ్ర) గరీబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు దేశానికి చేసిన ఆమె సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య శ్రీ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతాప రాములు నాయకులు ఉలిపే మల్లేశం బద్దం సంజీవరెడ్డి చిలుకూరి సత్తిరెడ్డి కొండూరు భాస్కర్ బత్తిని లింగయ్య సహదేవ్ సత్యనారాయణ పాలకుర్ల వెంకటేశం మిర్యాల శ్రీనివాస్ దండ మల్లికార్జున్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రక్తదానశిబిరాన్నిప్రారంభించినఖమ్మంపోలీస్ కమిషనర్ సునీల్ దత్

**రక్తదానంచేసినమంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయఇన్చార్జి దయాకర్ రెడ్డి.**

**ఎస్ఐని సన్మానించిన సిపి సునీల్ దత్**

**నేలకొండపల్లిలో విజయవంతమైనరక్తదానశిబిరం**

**రక్తదానం చేసిన 1254 మంది దాతలు**

**రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి**

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

నేలకొండపల్లి అక్టోబర్31 విజన్ ఆంధ్ర ప్రతినిధి పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో నేలకొండపల్లి పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని తొలుత ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. శిబిరంలో 1254 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిపి సునీల్ దత్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా నేలకొండపల్లి పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో 1254 మంది తమ రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలవడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు తమ రక్తాన్ని దానం చేయడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. తద్వారా తలసేమియా వ్యాధిగ్రస్తులతో పాటు అత్యవసర ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేకమందికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా కుటుంబ బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతలపై అవగాహన పెంచుకొని స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. అనంతరం రక్తదాన శిబిరం విజయవంతం కోసం అహర్నిశలు కృషి చేసిన కూసుమంచి సీఐ మురళి, స్థానిక ఎస్సై పి సంతోష్, ఇతర అధికారులు, సిబ్బందిని శాలువతో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీపీ రామానుజం, ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ మురళి, నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎస్సైలు పి సంతోష్, నాగరాజు, జగదీష్, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు,బెల్లం లక్ష్మి, ఇంటూరి అశోక్, బలుసు ప్రమీల, వల్లంచెట్ల భాస్కరరావు, కొంగర నారాయణరావు,కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, గుండా బ్రహ్మం, జర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, కట్టెకోల సుధాకర్, జెర్రిపోతుల సత్యనారాయణ. కడియాల నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులు అధైర్య పడదు

### -ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్



రేగొండ అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతన్నలు అధైర్య పడద్దని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్. శుక్రవారం మేకల రవికుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంతా తుఫాన్ రావడంతో పత్తి పంటలు, వరి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడైనా పంటలు నష్టపోయిన ఆ రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు అండగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గుర్తు చేశారు.

## విద్యా భారతి పాఠశాలలో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్....

కుబీర్, అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర):: కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్ ను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పురంశెట్టి లింగయ్య మాట్లాడుతూ.... న్యాయ న్యాయవాద వృత్తి చేస్తూ స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ప్రజలను రైతులను చైతన్య పరిచారని స్వదేశీ సంస్థానాల విలీనం కోసం ఎంతగానో కృషి చేశారని, వ్యక్తిగత, ప్రాంతీయ ప్రయోజనాల కంటే దేశ సమైక్యత సమగ్రత గొప్పవని చాటిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నాడు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతన్న, కరస్పాండెంట్ గంగా సింగ్, ఉపాధ్యాయులు సాయినాథ్, భోజన్న, కొట్టే రాజు, దేవకి, కవిత, సరోజన, రాణి, అంజలి, శ్రీవిద్య, పద్మ, శృతిక, నందిని, నేహా, గంగమణి, సరస్వతి, విద్యార్థిని – విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి– మండల సురేందర్

విజన్ ఆంధ్ర అక్టోబర్ 31 భీమదేవరపల్లి: మండలం లో వరదల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని పత్తి, వరి,మక్క చేతికి అందొచ్చిన పంటలు పూర్తిగా ధ్వంసం కావడంతో రైతులు కన్నీరు మున్నీరువుతు న్నారని భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ నాయకుడు మండల సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల విలేకరులతో మాట్లాడుతూ... ప్రతి రైతుకు ఎకరాకు రూ. 50,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన కొత్తపల్లి గ్రామానికి చెందిన అప్పని నాగన్నతో పాటు, ఇసం పెళ్లి ప్రణయ్%-%కల్పన దంపతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని సురేందర్ ప్రభుత్వంను కోరారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి తక్షణ చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దేశ ఐక్యతకు పటేల్ సేవలు చిరస్మరణీయం

### - చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం

చేవెళ్ల,అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): దేశ ఐక్యతకు, సమగ్రతకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలు అపారమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ నాయకుడు కె.ఎస్. రత్నం అన్నారు. ఉక్కుమనిషి, మాజీ ఉప ప్రధాన మంత్రి, దేశ తొలి హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం మాట్లాడుతూ... సర్దార్ వల్లభభాయ్ పటేల్ 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నాడియాద్‌లో జన్మించారని గుర్తుచేశారు. భారతదేశాన్ని ఏకం చేయడంలో పటేల్ చేసిన కృషి విశిష్టమని, అందుకే ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న "జాతీయ ఐక్యతా దినోత్సవం"గా ఘనంగా జరుపుకుంటామని అన్నారు. సర్దార్ పటేల్ భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచారని, ఆయన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ గొప్పతనాన్ని వివరిస్తే కాంగ్రెస్ పార్టీకి నచ్చదని, ప్రజలు ఆ పార్టీని ఎప్పటికీ క్షమించరని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఉక్కుమనిషి జయంతి ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, దేశ ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత కోసం ఆయన చూపిన ధైర్యం, సంకల్పం నేటి యువతకు ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి భారతీయుడు పటేల్ మార్గంలో నడవాలని అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, పటేల్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మున్నూరి శ్రీకాంత్, నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, చీర శ్రీనివాస్ యాదవ్, మల్గారి మధుకర్ రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, జయసింహా రెడ్డి, పెద్దోళ్ల కృష్ణ, అత్తెల్లి మధుసూదన్ రెడ్డి, పిసరి శ్రీకాంత్, పాల్కుట్ల బాలయ్య, ఆలూరు కుమ్మరి కృష్ణ, వెంకటేష్ పాగ, చాకలి శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, దామోదర్ చారి తదితరులు పాల్గొన్నారు.

